DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, జనవరి 20, 2026

# హరీష్ రావుకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదం



- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీలేదన్నా,బీఆర్ఎస్ నేతలను వేధించేందుకే విచారణలు
- అధికారాన్ని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ రాజకీయ నాటకాలు
- మున్సిపల్ ఎన్నికల భయంతోనే కాంగ్రెస్ డ్రామాలు
- బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

11 లో



## మేడారంలో మంత్రివర్గ భేటీ
# రాష్ట్రవ్యాప్తంగా సంచలనం
### అడవీ ప్రాంతంలో ప్రజాపాలనకు నాంది

- మేడారం చరిత్రలో ఓ ఖ్యాతి గల ఘట్టం
- ఉట్టిపడుతున్న ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయం
- గిరిజనుల చిత్ర ప్రదర్శనకు ముగ్ధులైన ప్రముఖులు
- గుడిసెల జీవనం... చిత్రాల ద్వారా ఆవిష్కరణ
- గొత్తికోయ గిరిజనుల వేషధారణ, నృత్యాలు ఆకట్టుకున్నాయి
- డోలీల నాదంతో మేడారం మారుమోగింది
- సంతోషం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మంత్రివర్గ సభ్యులు ముగ్దులైన దృశ్యాలు
- గిరిజనుల జీవనశైలిని ప్రత్యక్షంగా చూశారు
- ఆనందం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క
- భక్తులు, మహిళలు ఆశ్చర్యపోయిన క్షణాలు
- సి.ఎం పిలుపుతో గద్దెలకు తరలివచ్చిన మహిళలు
- హరిత హోటల్‌లో మంత్రుల బస ప్రత్యేక ఆకర్షణ
- గద్దెల వద్ద మహిళలతో సి.ఎం ముఖాముఖి
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- సి.ఎం పై ప్రజాదరణకు నిదర్శనం
- మేడారం వేదికగా చరిత్ర సృష్టించిన ప్రభుత్వం

7,12 లో

మేడారం శ్రీ సమ్మక్క–సారలమ్మ మహాజాతర వేదికగా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం మరోసారి ప్రపంచానికి చాటబడింది. గిరిజనుల జీవన విధానం, ఆచారాలు, నడవడికలు ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆదిమ కాలంలో ఆదివాసీలు గ్రామాల్లో గుడిసెల్లో నివసించిన విధానం, వారి జీవనశైలి, సంప్రదాయాలు చిత్రాల ద్వారా ప్రత్యక్షంగా చూపించగా, సందర్శించిన భక్తులు, ప్రముఖులు ముగ్దులయ్యారు. ముఖ్యంగా గొత్తికోయ గిరిజనుల వేషధారణ, భాష, డోలీలతో చేసిన నృత్యాలు మేడారం వేదికను సంబరంగా మార్చాయి.

ఏటూరునాగారం క్రైం,జనవరి 19,(డిడి9 వార్త )



12 లో

### లక్షా 98 వేల ఎకరాల
# అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 74 వేల 163 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం
- పేదల సంక్షేమానికి 47 వేల 710 కోట్లు ఖర్చు

## 100 పడకల ఏరియా ఆసుపత్రిని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

10 లో

- ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

# సారి.. క్షమించండి!
### అనుకున్న సమయానికి డ్రా తీయలేక పోయాం



- డ్రా తప్పక తీసుడే
- డ్రా సమయానికి 24 గంటల ముందే సమాచారం ఇస్తాం
- దయచేసి సహకరించండి
- ఇదీ లక్కీ డ్రా నిర్వాహకుల లెక్క
- అభయ హస్తం అందిస్తున్న ఖద్దరు చొక్కా....?
- సుప్త చేతనావస్థలో ఖాకీ చొక్కా...!

2 లో

లక్కీ లాటరీ నిర్వాహకులు భరి తెగించి పోతున్నారు. ఎవడు ఎం చేసినా మాకేంటి అంటూ రెచ్చి పోతున్నారు. మేము ఎం చేయాలో అది చేసి తీరుతాం అంటూ బస్తిమే సవాల్ విసురుతున్నారు. అది అహంకారమో.. అధికార అండతో సాగే దు రహంకారమో.. లేక డబ్బు మదంతో అందరినీ మేనేజ్ చేస్తామనుకునే బలుపు తనమో కానీ... అక్రమార్కులు మాత్రం... చట్టాన్ని.. న్యాయాన్ని.. దేన్నీ లెక్క చేయకుండా తమ పని తాము కానిచ్చుకు పోతున్నారు అనడానికి ఇక్కడ జరుగుతున్న సంఘటనలు సజీవ సాక్షాలు గానిలు స్తున్నాయి.

భూపాలపల్లి, ( డిడి 9 వార్త )

# పరిపాలనా వైఫల్యమా అధికారుల నిర్లక్ష్యమా?

- మంథనిలో నిలుపుదలపై వెల్లువెత్తుతున్న ప్రశ్నలు
- ఒకే జిల్లాలో వేర్వేరు విధానాలా?
- రెండు నెలలుగా ఆగిపోయిన ఉచిత ఇసుక సరఫరా
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిన పరిస్థితి
- ఇసుక లేక పనిలేక కూలీల అవస్థలు
- లబ్దిదారుల్లో తీవ్ర అసంతృప్తి
- ప్రభుత్వం వెంటనే స్పందించాలన్న ప్రజల డిమాండ్
- ఉచిత ఇసుక హామీలు కాగితాలకే పరిమితమా?
- మంథనిలో ఇసుక సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్
- మంత్రి నియోజకవర్గంలోనే ఇసుక కొరత
- మంథనిలో ఉచిత ఇసుకకు బ్రేకులు
- గోదావరిఖనిలో ప్రారంభం





11 లో


గురువారం, జనవరి 8, 2026

# భరితెగిస్తున్న లాటరీ మాఫియా

## లక్కీ లాటరీ పేరిట పోలీసులకు బురిడీ

2430 కూపన్లు అమ్మకానికి సిద్ధం.. అమ్మిన 70 కూపన్లు సీజ్

కేసు నమోదయ్యాక వాట్సాప్ గ్రూపుల్లో వ్యాపారం షురూ

- కేసు పెట్టి కూపన్లు సీజ్ చేసిన ఆగని వ్యాపారం
- కేసులు పెట్టిన ప్రాంతంలో నిషేధం.. పరిసర ప్రాంతాల్లో ప్రారంభం
- సక్సెస్ ఫుల్ గా టికెట్ల అమ్మకాలు, అనుకున్న సమయానికి "లక్కీ డ్రా"లు
- ఒక్కో కూపన్ ధర రూ. 5001, 2500 కూపన్ల ముద్రణ
- కేసులంటే.. భయమే లేదు!.. ఖాకీలంటే.. లెక్కే లేదు?
- కాళేశ్వరుడి సాక్షిగా అవినీతి తంతు
- కమిషన్ ఎరతో భాగస్వాములుగా మారిన ఉద్యోగులు, ప్రముఖులు

2 లో

"శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు" అన్న సామెతను నిజం చేస్తూ, తక్కువ విలు... రెట్టింపు సంపాదించాలనే దురాశకు, ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని, ... మలుచుకుంటూ ఒక అక్రమ లక్కీ లాటరీ దందాకు తెరలేపాడు ఓ ప్రబుద్ధు... డ్రా నాటకానికి కాళేశ్వరుడే సాక్షిగా మారినట్టు పరిస్థితి తయారైంది. ... వ్యవహారంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రశ్నించే గొంతుక... అయ్యే వ్యక్తులను సైతం కమిషన్ల ఎరతో భాగస్వాములుగా మ... ప్రచారం చేస్తూ, సుమారు ముప్పావు కోటి విలువ చేసే ఆస్తి... 2500 కూపన్లు ముద్రించి, ఒక్కో కూపన్‌ను రూ. 5001కి ... పసికట్టిన డీడీ9 వార్త వరుస కథనాలతో బహిర్గతం చే...



# సారి.. క్షమించండి!


లక్కీ లాటరీ నిర్వాహకులు భరి తెగించి పోతున్నారు. ఎవడు ఎం చేసినా మాకేంటి అంటూ రెచ్చి పోతున్నారు. మేము ఎం చేయాలో అది చేసి తీరుతాం అంటూ బస్తిమే సవాల్ విసురుతున్నారు. అది అహంకారమో.. అధికార అండతో సాగే దురహంకారమో.. లేక డబ్బు మదంతో అందరినీ మేనేజ్ చేస్తామనుకునే బలుపు తనమో కానీ... అక్రమార్కులు మాత్రం... చట్టాన్ని.. న్యాయాన్ని.. దేన్నీ లెక్క చేయకుండా తమ పని తాము కానిచ్చుకు పోతున్నారు అనడానికి ఇక్కడ జరుగుతున్న సంఘటనలు సజీవ సాక్షాలుగానిలు స్తున్నాయి.


## అనుకున్న సమయానికి డ్రా తీయలేక పోయాం

- డ్రా తప్పక తీసుడే
- డ్రా సమయానికి 24 గంటల ముందే సమాచారం ఇస్తాం
- దయచేసి సహకరించండి
- ఇదీ లక్కీ డ్రా నిర్వాహకుల లెక్క
- అభయ హస్తం అందిస్తున్న ఖద్దరు చొక్కా....?
- సుప్త చేతనావస్థలో ఖాకీ చొక్కా...!



**భూపాలపల్లి జనవరి 19 ( డిడి 9 వార్త )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం కాళేశ్వరం కేంద్రం గా సాగుతున్న లక్కీ లాటరీ వ్యవహారం జన సామాన్యాన్ని అచ్చెరువొందిస్తోంది. పరమ శివుని సాక్షిగా సాగుతున్న పచ్చి అక్రమ దందాకు అందరి సహకారం ఉందని పిస్తోంది. కాళేశ్వరం లోని ఒక లాడ్జ్ ను అమ్ముకునే క్రమంలో అసలు కంటే రెట్టింపు సంపాదించాలనే దురాలోచనతో లక్కీ లాటరీ అనే వక్ర మార్గానికి తెర లేపాడు అక్రమార్కుడు. ప్రజల బలహీన తలను ఆసరాగా చేసుకుని తన పలుకు బడిని పెట్టుబడిగా పెట్టిన ఆ బిగ్ షాట్ అందరినీ భాగస్వామ్యులను చేస్తూ లక్కీ డ్రా దందానుగుట్టు చప్పుడు కాకుండా కొనసాగించాచాడు ఆ ప్రబుద్ధుడు. అనైతిక, అక్రమ దందాను తన వరుస కథనాలతో బట్ట బయలు చేసింది " డిడి 9వార్త " ఇంకేముంది తేలు కుట్టిన దొంగల్లాగ అందరూ మరీ ముఖ్యంగా పోలీసులు తమ పని మెదలు పెట్టారు. ఆ లాటరీ నిర్వాహకునిపై కేసు నమోదు చేసి మమా అనిపించేసు కున్నారు సంబంధిత పోలీసులు. కాల క్రమంలో అందరూ మరిచి పోయారు అనుకున్నాడో, లేక అందరి అండ దండలు పొందాను అనుకున్నాడో కానీ కేసు నమోదు అయినా కూడా లెక్క లేని తనంతో బరి తెగించి తన లాటరీ కూపన్ల అమ్మకాలను కొన సాగిస్తున్న క్రమాన్ని మళ్ళీ డిడి 9 బహిర్గతం చేయడం, ఈ తతంగం అంతా రాష్ట్ర పోలీస్ బాస్ తో పాటు రాష్ట్ర హైకోర్టు కు చేరడం జరిగింది. దీనితో అనుకున్న సమయం ( సంక్రాతి )కీ డ్రా నిర్వహించని నిర్వాహకులు కూపన్లు కొన్న వారిని




క్షమించాలి అనుకున్న సమయానికి డ్రా తీయలేక పోయాం.. సహకరించగలరు అంటూ.. తప్పక డ్రా తీస్తాం అని సామాజిక మధ్యమాల్లో ప్రకటనలు చేస్తూ డ్రాకు 24 గంటల ముందు వివరాలు అందిస్తాం అని మెసేజ్ లు పెట్టడం వారి బరి తెగింపు తనానికి అద్దం పడుతోంది. ఈ లెక్కన లాటరీ నిర్వాహకులు రెచ్చి పోవడానికి అధికార పార్టీ నాయకుల అభయ హస్తమేనని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఓ పెద్ద నాయకుని అండతోనే ఈ దందా సాగుతోందని, అందుకే అక్రమ వ్యవహారాలకు అడ్డుకట్ట వేసే ఖాకీలు తప్పని పరిస్థితుల్లో సుప్త చేతనా వస్తలో ఉన్నారని ఆరోపణలు విన వస్తున్నాయి.

## లక్కీ లాటరీపై హైకోర్ట్ సీరియస్

- కోర్టు మెట్లు ఎక్కిన లాటరీ పంచాయతీ
- చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ శాఖకు ఆదేశాలు

2 లో



# మంత్రి శ్రీధర్ బాబుకు పాలాభిషేకం చేసిన గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు



**మంథని, జనవరి 19 (డిడి 9 వార్త):**

ఖమ్మంపల్లి గ్రామ సమ్మక్క-సారక్క మినీ మేడారం అభివృద్ధికి రూ.4 లక్షల నిధులు మంజూరు చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఖమ్మంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్శ ఓదెలు ఆధ్వర్యంలో నిర్వహించారు. సమ్మక్క-సారక్క మినీ మేడారం అభివృద్ధికి నిధులు అందించినందుకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు కూడా పాలాభిషేకం చేశారు. నిధులు మంజూరు చేసినందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడిన మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు అల్లం కుమార స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు పర్శ ఓదెలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య, గ్రామ యువజన అధ్యక్షుడు, వార్డు సభ్యులు దొమ్మటి రాజేందర్, అల్లం శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవస్థానాల అభివృద్ధికి నిధులు విడుదల చేయడం గొప్ప వరమని పేర్కొన్నారు. ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర సందర్భంగా అడవి శ్రీరాంపూర్ నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి

- **టీజీఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఉప సర్పంచ్ వినతి**

**మంథని, జనవరి 19 (డిడి 9 వార్త):**

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామం నుండి భక్తులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామ ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతి కోరారు. ఈ మేరకు సోమవారం టీజీఆర్టీసీ మంథని డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మేడారం జాతరకు అడవి శ్రీరాంపూర్ గ్రామం నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని తెలిపారు. సరైన రవాణా సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు ప్రయాణంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

కావున జాతర రోజులలో అడవి శ్రీరాంపూర్ గ్రామం నుండి మేడారానికి ప్రత్యేక బస్సులు లేదా అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. టీజీఆర్టీసీ అధికారులు స్పందించి భక్తుల ప్రయాణ సౌకర్యార్థం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# మద్యం మత్తులో డ్రైవింగ్... ప్రాణాలకు ముప్పు

- **సురక్షిత డ్రైవింగ్‌తోనే సంతోషమైన జీవితం**
- **'అరైవ్ – అలైవ్' కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ హెచ్చరిక**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి19 (డిడి9 వార్త):**

మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఒక వ్యక్తి మాత్రమే కాకుండా, ఒక కుటుంబం మొత్తం జీవితం నాశనం అవుతుందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ - అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజున బ్లాక్ స్పాట్ల సందర్శన, రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్, పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి మేడిపల్లి సెంటర్ వద్ద ఉన్న బ్లాక్ స్పాట్‌ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్‌తో కలిసి సందర్శించారు. అక్కడ ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సీపీ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ... పెద్దపల్లి-మంచిర్యాల జోన్ పరిధిలో పోలీస్ అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి బ్లాక్ స్పాట్లను గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు, వాటి వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాలు, జైలు శిక్ష లేదా సామాజిక సేవ విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలనీ సూచించారు. మద్యం మత్తులో అతివేగంగా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసుల్లో డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, అవసరమైతే జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదం జరిగితే, అది హత్యకు సమానమైన నేరం కింద పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులు డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసుల్లో శిక్షకు గురైతే సస్పెన్షన్ తప్పదని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన లేదా శాశ్వత వికలాంగులైన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక ఇబ్బందుల గురించి ప్రజలకు వివరించారు. అందరూ మద్యం సేవించి వాహనం నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలను పాటించి తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్ కిరణ్, ట్రాఫిక్ ఎస్సై హరీశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కంకర పోసారు వదిలేసారు

- **రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి**
- **ఎమ్మార్పీఎస్ టీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా మల్లంపల్లి మండలం లోని పందికుంట గ్రామంలో కాంట్రాక్టర్ రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలివేశారనీ ఎమ్మార్పీఎస్ పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య అన్నారు. పందికుంట గ్రామం నుండి జాతీయ రహదారి స్టేజి వరకు రోడ్డును తవ్వి కంకర పోసి వదిలివేసారని దీనితో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన ఆవేదన చెందారు. రోడ్డు పనులు వేగవంతంగా చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాల్సిన కాంట్రాక్టర్ పట్టించుకోవడంలేదని, దీనిపై అధికారుల పర్యవేక్షణ సైతం కొరబడిందని ఆయన ఆరోపించారు. అసంపూర్తి రోడ్డు పనుల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు గాయాల పాలవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టర్ చేత పనులు పూర్తి చేయించాలని గడ్డం భద్రయ్య డిమాండ్ చేస్తున్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శ

- **ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

కాశిందేవిపేట గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి రంగయ్య కుటుంబానికి 5000 రూపాయలు మరియు సమ్మక్క గారి కుటుంబానికి 3000 వాంకుడోత్ బాల్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన చేశారు మరియు వారి కుటుంబాలకి అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేవరనేని స్వామి రావు ఉప సర్పంచ్ సుదర్శన్ , లియాకత్ అలీ , మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రాజా హుస్సేన్ , గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి గుండాల భాస్కర్ , అజారుద్దీన్ , రాములు , నరసయ్య , కనకం రంజిత్ గారు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి19:**



జిల్లాలో నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో, మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా ప్రముఖ సంస్థ అయిన " వెంకట్ సాయి ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్( అధీకృత జాన్ డీర్ ట్రాక్టర్ కంపెని డీలర్ ), నందు మహబూబాబాద్, మరిపెడ, తొర్రూరు ప్రాంతాల్లోని కంపెని సర్వీస్ విభాగాల్లో టెక్నీషియన్/మెకానిక్ / హెల్పర్ గా ఉద్యోగ అవకాశాలను కల్పించడం కొరకు 21 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఉపాధి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.



# గర్భకోశ చికిత్స శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (గార్ల) జనవరి 19:** గర్భకోశ చికిత్స శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని మండల పశు వైద్యాధికారి డా.సురేష్ అన్నారు. పశుగణాభివృద్ధి, వరంగల్ మరియు పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాత పోచారం గ్రామంలో గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. పశువులకు లింగ నిర్ధారిత వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించి ఆడ దూడలను పొంద వచ్చు అని డా.సురేష్ సూచించారు. ఈ శిబిరంలో, 44 ఎదకు రాని పశువులకు, 26 పశువులకు చూడి పరీక్షలు, 4 పశువులకు కృత్రిమ గర్భధారణ, 36 దూడలకు నట్టల నివారణా మందుల పంపిణీ, 79 పశువులకు సాధారణ చికిత్స ను అందించినట్లు పశువైద్యాధికారి డా. వి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. గోపాలమిత్రలు సంజీవ్, నగేష్, రవి, గ్రామ సర్పంచ్ రమ్య నాగార్జున, పంచాయతీ సెక్రెటరీ బానోతు రమేష్, ఉప సర్పంచ్ బయ్య సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# చికిత్స కోసం రూ.2 లక్షల 50 వేల LOC అందజేత

- సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మంథని, జనవరి 19 (డిడి 9 వార్త):** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేదల పాలిట అండగా నిలుస్తూ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. మంథని నియోజకవర్గం మల్హర్ రావు మండలం గాదంపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రమేష్ కి అనారోగ్య వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వేల LOCను సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయించారు.

పుప్పాల రమేష్ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, కుటుంబ సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు సహాయం కోసం వినతిపత్రం అందజేశారు. దీనికి వెంటనే స్పందించిన మంత్రి, సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2,50,000 LOC మంజూరు చేయించి అందజేయించారు.

ఈ LOCను హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ ఆర్థిక సహాయం వల్ల తమకు పెద్ద ఊరట లభించిందని పుప్పాల రమేష్ కుటుంబ సభ్యులు తెలిపారు.

# గడువులోగా గ్రామపంచాయతీ ఎన్నికల ఖర్చుల వివరాలు అందించండి

- ఎంపీడీఓ బద్రి శైలజారాణి



**మంథని, జనవరి 19 (డిడి 9 వార్త):** రామగిరి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 నందు పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు అందరూ కూడా విధిగా ఎన్నికల ఖర్చుల వివరాలు తేదీ 23.01.2026 లోగా సమర్పించవలని ఎంపీడీఓ బద్రి శైలజారాణి కోరారు. సోమవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5000 జనాభా కంటే అధికంగా ఉన్న గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు రూ.2.5 లక్షల వరకు, వార్డు సభ్యులు రూ.50 వేల వరకు, అలాగే ఐదు వేల కంటే తక్కువ జనాభా కలిగిన సర్పంచ్ అభ్యర్థులు రూ.1.5 లక్షల వరకు, వార్డు సభ్యులు రూ.30 వేల వరకు ఖర్చు చేయుటకు అవకాశం కలదు. నామినేషన్ వేసిన తేదీ నుండి ఎన్నికల ఫలితాలు ముగిసే వరకు ఖర్చుల వివరములు తెలియజేయాల్సి ఉండలి. ఒకవేళ ఎవరైనా ఖర్చుల వివరములు సమర్పించరో వారు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో పోటీ చేయుటకు అనర్హులుగా ప్రకటించబడతారు. కాబట్టి అందరూ విధిగా ఎన్నికల ఖర్చులు వివరములను అందించుటకు కోరనైనది. ఎవరికైనా ఇంకా ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే రామగిరి సహాయ ఎన్నికల ఖర్చుల అధికారిని సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమాపివి రావు, ఎంపీఓ ఇట్టవేన మౌనిక, పంచాయతీరాజ్ ఏ.ఈ వరలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌కు కసరత్తు పూర్తి

- ఈనెల 21న షెడ్యూల్ ప్రకటించే అవకాశం



**మంథని, జనవరి 19 (డిడి 9 వార్త):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. ఈనెల 21వ తేదీన మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఈనెల 26 లేదా 27 తేదీల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమాచారం. నోటిఫికేషన్ విడుదలైన రోజునుంచే నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. 29వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనుండగా, 30వ తేదీన నామినేషన్ల పరిశీలన, తిరస్కరణ ప్రక్రియ చేపట్టనున్నారు.

31వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాల స్వీకరణ చేపట్టనుండగా, ఫిబ్రవరి 1వ తేదీన అభ్యంతరాల పరిష్కారం పూర్తిచేయనున్నారు. ఫిబ్రవరి 2వ తేదీ నామినేషన్ ఉపసంహరణకు చివరి గడువుగా నిర్ణయించనున్నారు.

ఫిబ్రవరి 3వ తేదీ నుంచి వారం రోజుల పాటు అభ్యర్థులకు ఎన్నికల ప్రచారానికి అవకాశం కల్పించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 11 లేదా 12 తేదీల్లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఒకే రోజు ఒకేసారి పోలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

ఫిబ్రవరి 14వ తేదీలోగా కొత్తగా ఎన్నికైన పాలకవర్గాల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# సింగరేణి ఆర్‌జీ–3 ఫారెస్ట్ డిపార్ట్మెంట్ పనితీరుపై విజిలెన్స్‌కు ఫిర్యాదు

- ప్రజాధన దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలి: మొలుమూరు శ్రీనివాస్



**మంథని, జనవరి 19 (డిడి 9 వార్త):**

సింగరేణి ఆర్జీ-3 పరిధిలోని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తీవ్ర నిర్లక్ష్యానికి పాల్పడిందని ఆరోపిస్తూ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పెద్దపల్లి జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, బిజెపి నాయకులు మొలుమూరు శ్రీనివాస్ తెలిపారు.

రాణి రుద్రమదేవి గ్రౌండ్ అభివృద్ధి పేరుతో లక్షల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసి, అనంతరం సరైన నిర్వహణ లేకపోవడంతో పనులు పూర్తిగా వృథాగా మారినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా క్రీడా మైదానంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గడ్డి, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసినప్పటికీ, పనులు పూర్తైన తర్వాత నీటి వసతి, పర్యవేక్షణ, సంరక్షణ లేకపోవడం వల్ల నాటిన గడ్డి మొత్తం ఎండిపోయి మైదానం నిరుపయోగంగా మారిందని ఆరోపించారు.

ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యం మాత్రమే కాకుండా ప్రజాధనానికి జరిగిన ఘోరమైన దుర్వినియోగమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పనులకు సంబంధించిన నిధులు ఎలా ఖర్చయ్యాయి, ఎవరి పర్యవేక్షణలో పనులు జరిగాయి, నిర్వహణ బాధ్యత ఎవరిదన్న అంశాలపై స్పష్టత లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నదని తెలిపారు.

అందుకే సింగరేణి ఆర్జీ-3 ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అంచనా వ్యయం, బిల్లులు, పనుల నాణ్యత, నిర్వహణ లోపాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇది రాజకీయ అంశం గానీ, వ్యక్తిగత ఆరోపణ గానీ కాదని, పూర్తిగా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. ప్రజల డబ్బు ప్రజలకే ఉపయోగపడాలన్నదే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రాణి రుద్రమదేవి గ్రౌండ్‌ను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు....

- **మన అశ్వారావుపేట శాసనసభ్యులు – గౌరవ శ్రీ జారె ఆదినారాయణ గారి పర్యటన**



**అశ్వారావుపేట:( డి డి 9 వార్త)**

ఈరోజు (మంగళవారం) అశ్వారావుపేట నియోజకవర్గం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా మన అశ్వారావుపేట శాసన సభ్యులు గౌరవ శ్రీ జారె ఆదినారాయణ గారు మరోసారి విస్తృత పర్యటనతో ప్రజల మధ్యకు రానున్నారు. ఉదయం 9.00 గంటలకు గండుగులపల్లి ZPHS స్కూల్ CM Cup క్రీడా పోటీ కార్యక్రమ ప్రారంభోత్సవం క్రీడల ద్వారా యువతలో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా, విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ మన ఎమ్మెల్యే గారు విద్యార్థులను, క్రీడాకారులను ఉత్సాహపరచనున్నారు. ఉదయం 9.30 గంటలకు అంకంపాలెం - గిరిజన ఆశ్రమ పాఠశాల రూ.1 కోటి 60 లక్షలతో అదనపు తరగతి గదులు రూ.80 లక్షలతో స్టాఫ్ క్వార్టర్స్మొత్తం రూ.2 కోట్లు 40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులతో కూడిన పాఠశాలలు అందించాలన్న సంకల్పానికి ఇది నిదర్శనం అశ్వారావుపేట మున్సిపాలిటీ - అభివృద్ధి పండుగ

ఉదయం 10.30 - పేట మాలపల్లి

ఉదయం 11.30 - పేరాయిగూడెం

మధ్యాహ్నం 12.30 - దొంతికుంట

రూ.84 లక్షలతో CC రోడ్ల ప్రారంభోత్సవం మహిళలందరికీ చీరల పంపిణీ కార్యక్రమం మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం--- రోడ్లు - అభివృద్ధికి మార్గాలు, చీరలు - మహిళల గౌరవానికి అశ్వారావుపేటలో అభివృద్ధి అంటే మాటలు కాదు--- పనులు విద్యలో పురోగతి...... క్రీడల్లో ప్రోత్సాహం.... మౌలిక వసతుల విస్తరణ.... మహిళా సంక్షేమం...... ఇవన్నీ ఒక్కరోజులోనే--- మన అశ్వారావుపేట శాసనసభ్యులు జారె అదినారాయణ చేతుల మీదుగా జరుగుతాయి ఈ కార్యక్రమాలలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధ్యక్షులు మహిళా అధ్యక్షులు యూత్ అధ్యక్షులు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు వార్డు సభ్యులు BC, SC, ST సెల్ నాయకులు సేవాదళ్ అధ్యక్షులు, ఇంచార్జీలు సోషల్ మీడియా కార్యకర్తలు అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుతున్నాము కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు

# హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దు: డి.ఎస్.పి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 19:**




హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని డీఎస్పీ తిరుపతిరావు అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ & పోలీసులు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డి ఎస్ పి అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ మహేందర్ రెడ్డి ట్రాఫిక్ ఎస్ ఐ అరుణ్ కుమార్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, కళాశాల ప్రిన్సిపల్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ విద్యార్థినికి రోటరీ క్లబ్ బాసట

- **రూ. 31,116 ఆర్థిక సహాయం అందజేత**




**భద్రాచలం, జనవరి 19 (డిడి9 వార్త)**

నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలవడమే నిజమైన సేవ అని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం నిరూపించింది. "సేవే మన ధర్మం" అనే రోటరీ ఆశయంతో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒక మెడికల్ విద్యార్థినికి క్లబ్ ప్రతినిధులు సోమవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

**వివరాల్లోకి వెళ్తే..**

స్థానిక భవ్య రెసిడెన్సీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న వ్యక్తి కుమార్తె పునుగుపాటి మనస్విని, ఇటీవల జరిగిన నీట్ (NEET) పరీక్షలో ప్రతిభ చాటి కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ప్రభుత్వ సీటు లభించినప్పటికీ.. హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, మెస్ చార్జీలు భరించే శక్తి ఆ కుటుంబానికి లేకపోవడంతో రోటరీ క్లబ్ స్పందించింది. విద్యార్థిని తండ్రి ఆర్థిక పరిస్థితిని క్లబ్ సమావేశంలో చర్చించి, సభ్యులందరి సహకారంతో తక్షణ సహాయంగా రూ. 31,116/చెక్కును అందజేశారు.

ఈ కార్యక్రమం క్లబ్ ప్రెసిడెంట్ వి. వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక ప్రతిభావంతురాలైన విద్యార్థిని ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ సాయం అందించామన్నారు. భవిష్యత్తులో మనస్విని మంచి వైద్యురాలిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ట్రెజరర్ హరి ప్రసన్న కుమార్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ అజీమ్, అసిస్టెంట్ గవర్నర్ పీపీ. శ్రీమహాలక్ష్మి, ప్రోగ్రాం చైర్మన్ కోత రామకృష్ణ, క్లబ్ పూర్వ అధ్యక్షులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# ముప్పనపల్లి పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగింపు

**డిడి9వార్త,కన్నాయిగూడెం:**

ముప్పనపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం చుట్టూ పిచ్చి మొక్కలు అధికంగా పెరిగి విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని పాఠశాల హెడ్‌మాస్టర్ వేణుగోపాల్ ఉప సర్పంచ్ చీదరి సుమన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వెంటనే స్పందించిన ఉప సర్పంచ్ డోజర్, జేసీబీ ఏర్పాటు చేసి పాఠశాల పరిసరాల్లోని పిచ్చి మొక్కలను తొలగించారు. దీంతో పాఠశాల ప్రాంగణం శుభ్రంగా మారింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



# అశ్వారావుపేట మండలానికి కూతవేటు దూరంలో అర్ధరాత్రి క్షుద్రపూజలు కలకలం...

**అశ్వరావుపేట:( డి డి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారంవారిగూడెంలో అర్ధరాత్రి జరిగిన క్షుద్ర పూజలు కలకలం రేపాయి. అల్లాడి పద్మ ఇంటి వరండాలో పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, జంతు పుర్రెతో పూజలు చేసినట్టు సామగ్రిని గుర్తించారు. అమావాస్య రాత్రి ఎవరో ఈ పూజలు చేశారని గ్రామస్తులు భయభ్రాంతులకు గుర్రై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టరు

# భాగ్యనగర్ సర్పంచ్‌ను సన్మానించిన అధికారులు

**డిడి9 వార్త జనవరి19, ఖమ్మం బ్యూరో(కారేపల్లి) :**

భాగ్యనగర్ తండా గ్రామపంచాయితీ సర్పంచ్ బానోత్ హీరాలాల్‌ను మండల విద్యాధికారి దుగ్గిరాల జయరాజ్ సన్మానించారు. సోమవారం మండల వనరుల కేంద్రానికి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన సర్పంచ్‌ను హిరాలాల్‌ను స్వాగతం పలికిన అధికారులు శాలవతో సన్మానించారు. ఈసందర్భంగా భాగ్యనగర్‌తండా గ్రామపంచాయతీలోని పాఠశాలలో సమస్యలను ఎంఈవో వివరించారు. పాఠశాలలో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్ళి పరిష్కరించాలని సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు వాంకుడోత్ గాంధీ, రాంబాబు, ఉపాధ్యాయులు బానోత్ శ్యామ్, లావుడ్యా లక్ష్మణ్ తదితరులు పాల్గన్నారు.





# 24న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు

- **వసంత పంచమి సందర్భంగా అభిషేకాలు, చండీ హోమం**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి19 (డిడి9 వార్త):**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం బి గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం ఈ నెల 24న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గుర్రాల చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి జన్మ నక్షత్రం ఉత్తరాభాద్ర, వసంత పంచమి శుభ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, చండీ హోమం (చండీయాగం) నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ..., ఆలయ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని తెలిపారు. పారిశ్రామిక ప్రాంత ప్రజలు, ముదిరాజ్ కుల బాంధవులు, మహిళలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలు, చండీయాగంలో పాల్గొని ఆశీస్సులు, కృపాకటాక్షం పొందాలని ఆలయ కమిటీ కోరింది.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ రావుల స్వరాజ్, ట్రెజరర్ బండి రాజేష్, బర్ల మల్లయ్య, బొజ్జ ఉప్పలయ్య, శ్రీనివాస్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ...

- **మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలని...**
- **జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీ లలో తీర్మానాలు చేయించవలసిందిగా టి పి సి సి నిర్ణయం.**

**మణుగూరు. జనవరి 19 (డి డి 9వార్త)**

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా..మహాత్మగాంధీ పేరుతో నడుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తుంగలో తొక్కుతూ.. కోట్లాదిమంది గ్రామీణ పేదల కడుపులు కొట్టాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ.. ఈ నెల 20 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ లలో యధావిధిగా మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ తీర్మానాలు చేయవలసిందిగా.. ఏఐసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా టిపిసిసి నిర్ణయించింది. అందులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీ లలో తీర్మానాలు చేయించవలసిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు,సర్పంచులకు, ఉప సర్పంచులకు డిసిసి అధ్యక్షురాలు తోట. దేవిప్రసన్న తెలియజేశారు.



# ప్రజాసేవ కోసం వస్తున్నా... ఇంటి ఆడబిడ్డగా ఆదరించండి

- **నాయకురాలిగా కాదు సేవకురాలిగా సేవ చేస్తా**
- **సేవే లక్ష్యంగా రాజకీయాల్లో అడుగు**
- **పోగుల వకుళ**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి19 (డిడి9 వార్త):**

ప్రజాసేవనే పరమావధిగా భావించి రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నానని 49వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పోగుల వకుళ తెలిపారు. పదవులు వస్తుంటాయి- పోతుంటాయి కానీ, మనం చేసే సేవలే శాశ్వతంగా నిలిచిపోతాయని నమ్మకంతో పేద ప్రజల కష్టాల్లో భాగస్వాములమై ముందుకు సాగుతున్నామని ఆమె పేర్కొన్నారు. రామగుండం కేంద్రంగా లయన్స్ క్లబ్ శ్రీకారం అధ్యక్షురాలిగా, అలాగే అంగన్‌వాడీ టీచర్‌గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవంతో నేడు నేరుగా ప్రజాప్రతినిధిగా సేవ చేయాలనే ఆశయంతో ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. ఇంటి ఆడబిడ్డగా తనను ఆదరించి గెలిపిస్తే, నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తానని ప్రజలను చేతులు జోడించి కోరారు. రామగుండం ప్రాంత అభివృద్ధిలో తన వంతు బాధ్యతగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. సామాజిక సేవా నేపథ్యం కలిగిన పోగుల వకుళ రాబోయే రోజుల్లో కార్పొరేటర్‌గా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారని ఆమె తెలిపారు.



# జాతీయ ఎస్సీ కమిషన్‌తో సింగరేణి కీలక భేటీ

- **వడ్డేపల్లి రాంచందర్‌తో సీఎండీ కృష్ణ భాస్కర్ సమావేశం**
- **దిల్ కుశ గెస్ట్ హౌస్‌లో ఉన్నతస్థాయి చర్చలు**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి19 (డిడి9 వార్త):**

హైదరాబాద్‌లోని దిల్ కుశ గెస్ట్ హౌస్ లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ని సింగరేణి ఇన్చార్జి సీఎండీ డి. కృష్ణ భాస్కర్ (ఐఏఎస్), డైరెక్టర్ (పీఏ అండ్ డబ్ల్యూ) గౌతమ్ పొట్రు (ఐఏఎస్) ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు.



ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో ఎస్సీ వర్గాల సంక్షేమానికి సంబంధించి తీసుకుంటున్న చర్యలు, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ పథకాలు, కార్మికుల సంక్షేమంపై జరుగుతున్న కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు సమాచారం. అలాగే సంస్థలో సామాజిక సమానత్వం, న్యాయపరమైన హక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు కమిషన్ సభ్యుడికి వివరించినట్లు తెలిసింది. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ సింగరేణి సంస్థలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై ఆసక్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన విధానాలు అమలు చేయాలని సూచనలు చేసినట్లు సమాచారం. సింగరేణి యాజమాన్యం కూడా కమిషన్ సూచనలకు అనుగుణంగా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష

- **బీఆర్ఎస్ పార్టీ మేయర్ గెలిస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి.**
- **మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి.**
- **మెడికల్ కళాశాల తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా మార్చా.**
- **రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్.**



**డిడి9వార్త / రామగుండం జనవరి 20:**

ఈ రోజు రామగుండం 200 మందితో బీఆర్ఎస్ పార్టీ లో చేరిన సామాజిక కార్యకర్త కుటుకు స్వాతి ప్రవీణ్.తెలంగాణ ప్రజలందరికీ కెసిఆర్ బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని రామగుండం లో బీఆర్ఎస్ పార్టీ మేయర్ గా గెలిస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం 13 వ డివిజన్ లో సామాజిక కార్యకర్త

కటుకు స్వాతి ప్రవీణ్ తో పాటు రెండు వందల మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభయాస్తం కార్డు ఇచ్చి నెల రోజుల్లో హామిలను అమలు చేస్తామని మాట ఇచ్చి తప్పరన్నారు. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ మహిళలకు 2500 రూపాయలు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం విద్యార్థులకు స్కూటీలు

ఇస్తామని అబద్ధపు హామీలను చెప్పిన మోస చేశారన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను అభయ హస్తం బాకీ కార్డులను చూపించి హామీలు ఎందుకు నెరవేర్చలేదని నీలదీయాలని అన్నారు,గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గంలో కమీషన్లు కూల్చివేత మాత్రమే జరుగుతున్నాయని

అభివృద్ధి సాకుతో చిరు వ్యాపారుల దుకాణాలు కుల్చి వారిని రోడ్డున పడేసారన్నారు.

తాము ఐదేళ్లు రామగుండం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ పరిపాలన సాధించామని చెప్పారు. దశాబ్దాల కల అయిన మెడికల్ కళాశాల రామగుండం తీసుకువచ్చి 510 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయించాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఈ ప్రాంతానికి తీసుకు వచ్చామన్నారు రామగుండం పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 13 వ డివిజన్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గా కటుకు స్వాతి ప్రవీన్ లను ఆయన ప్రకటించారు.నాయకులు మిర్యాల రాజి రెడ్డి మూల విజయ రెడ్డి గోపు అయులయ్య యాదవ్ పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి మాజీ కార్పోరేటర్ రాకంలత దామోదర్ కుడుదుల శ్రీనివాస్ నూనే కోంరయ్య బోడ్డు రవీందర్ చిప్ప రాజేష్ చెలకలపల్లి శ్రీనివాస్ రాకం దామోదర్ కలవేన మల్లేష్ శంకర్ విఠల్ నగర్ క్లబ్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు దండే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





# మేడారం చరిత్రాలో ఓఖ్యాతి..!!

- ఉట్టిపడుతున్న సంస్రృకితి,సంప్రదాయం,,,
- ముగ్దుడైన ముఖ్యమంత్రి,,ప్రముఖులు,,భక్తులు,,
- మంత్రి సీతక్క సైతం ఆదివాసీ గిరిజనుల చూసి ఆనందపడె,,
- మేడారంలో భక్తులు,,ఇక్కడికి చేరినమహిళలుఆశ్చర్యపోయె

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త జనవరి 19**

భలే అద్బుతం ఈ ఆదివాసీల చిత్రప్ఫదర్రన ఆకట్టుకుంది ఆదివాసీల సంస్రృకితి ,సంప్ర దాయం ఉట్టిపడెలా ఉన్నాయి, ఆదిమకాలంలొ ఆదివాసీలు గ్రామాలలొ గుడిసెల్లొ నిశించేది వాల్ల నడవడిక జీవనవిధానం చిత్రాలద్వార ప్రదర్సన చేశారు అంతొకాకుండా గొత్తొ కోయ గిరిజనులు వేష,,బాషలు డోలీలతొ నృత్యాలు ఎంతొ అబ్బురపరచాయి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,, తిలకించి సంబురపడ్డా రు,,మంత్రివర్గభేటి అంతా ముగ్దులయ్యారు గిరిజనులు గూడెంలొ ఏవి ధంగా ఉంటారొ అదే విధంగా మెదిలారు ఆ డోలి వాయిద్యాలను చూసిన ప్రముఖులు, వందలాది మంది భక్తులు, ముఖ్యమంత్రి పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా ఉదయమె బస్సులలొ గద్దెలకు చేరుకున్న వేలాది మంది మహి ళలు ఆశ్చర్య పోయారు,,రోజు గూడెంలలొ మెదిలే మంత్రి సీతక్క సైతం సంబురపడ్డారు,,ముఖ్యమంత్రి మేడారం వేదిక చేసి మంత్రివర్గభేటి చేయడం రాష్టంల,నె సంచలనం అయింది.ఏ రాష్టంలొ కూడా చరిత్ర ఎరుగనివిధంగా గ్రామాల్లకి ప్రజాపాలన పథం పెట్టడం ఇదే ప్రథమంగా అయింది, మంత్రివర్గ భేటి కూడా దట్టమైన అడవిప్రాంతమైన మేడారం బాటపట్టడం హరితాహోటల్ లొ బసచేయడం అందరికి ఆశ్చర్యం వేసింది మళ్లీ గద్దెలవద్ద మహిళాసోదరీలతొ ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేయడం సి,ఎం పిలుపు ఇవ్వగానే వేలాది మంది తరలిరావడం ఎంతొనమ్మకం ఏర్పడింది అంతేకాకుండా సి ఎం కు ప్రజాదరణ ఉన్నవిషయం మంత్రులకు తెల్సింది,,



# ఆయిల్ పామ్ రైతులకు విన్నపము

**అశ్వరావుపేట:(డి డి 9 వార్త)**

పామ్ ఆయిల్ గెలలు ఉత్పత్తి తక్కువగా వస్తున్నా కారణంగా, మన అప్పారావుపేట కర్మాగారం ది: 21 012026 అనగా బుధవారం నుండి ప్రతీ సంవత్సరం లాగానే వార్షిక మైయింటేన్నెన్సు కొరకు కర్మాగారం నిలిపివేయడానికి యాజమాన్యం నిర్ణయం తీసుకోవడమైనది. ఇందు కారణంగా రైతులు సహకరించి తమ వద్ద ఉత్పత్తి అయిన ఆయిల్ పామ్ గెలలు మొత్తం అశ్వారావుపేట కర్మాగారమునకు తీసుకు వెళ్ళవలిసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాము. మన అప్పారావుపేట కర్మాగారంలో 2 టన్ను (2Ton) లోపు గెలలు మాత్రమే అన్లోడింగ్ జరపబడును. అశ్వారావుపేట కర్మాగారములో గెలల దిగుమతి యధావిధిగా జరుపబడును. రైతులు గమనించి ఫ్యాక్టరీల అభివృద్ధికి సహకరించగలరు

జనరల్ మేనేజర్,
మేనేజర్ (ప్లాంట్స్ & ప్రాజెక్టట్స్),
ఫ్యాక్టరీ మేనేజర్ ,అప్పారావుపేట
ఫ్యాక్టరీ ఇంచార్జ్ ,అశ్వరావుపేట.
డివిజనల్ ఆఫీసర్ ,అశ్వరావుపేట

## డిప్యూటీ సీఎం భట్టిపై అసత్య కథనాలు

# రాస్తే సహించం: ఎడారి ప్రదీప్ హెచ్చరిక

**భద్రాచలం జనవరి 19 ( డిడి9 వార్త )**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'కొత్త పలుకు' కథనంపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పత్రికా స్వేచ్ఛను అడ్డం పెట్టుకుని ప్రజా నాయకులపై బురద చల్లడం తగదని యువజన కాంగ్రెస్ నాయకులు ఎడారి ప్రదీప్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. భట్టి విక్రమార్కపై రాసిన రాతలు అహంకారపూరితంగా ఉన్నాయని, ఇవి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాక దళిత నాయకత్వాన్ని అవమానపరచడమేనని ఆయన మండిపడ్డారు.

మచ్చలేని రాజకీయ చరిత్ర ఆయనది

గాంధీ కుటుంబం ప్రేరణతో రాజకీయాల్లోకి వచ్చిన భట్టి విక్రమార్క, గత




40 ఏళ్లుగా అన్ని వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ప్రదీప్ గుర్తు చేశారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా ఉండి, ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్‌గా తెలంగాణ ఏర్పాటులో భట్టి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మచ్చలేని రాజకీయ చరిత్ర కలిగిన అటువంటి నాయకుడిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరి కాదన్నారు.

వాస్తవాలు తెలుసుకోకుండా కల్పిత గాథలా?

సింగరేణి వ్యవహారంలో వాస్తవాలు తెలుసుకోకుండా కల్పిత గాథలు రాయడం తెలంగాణ సమాజాన్ని కించపరచడమేనని ప్రదీప్ ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో కేసీఆర్ ప్రభుత్వం మీ పత్రికను నిషేధించినప్పుడు కాంగ్రెస్ పార్టీ మీకు అండగా నిలబడింది. కానీ నేడు అదే పార్టీకి మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు. కేవలం మీకు అనుకూలమైన వ్యక్తులను బలపరిచేందుకు ఇలాంటి రాతలు రాస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు దీన్ని గమనిస్తున్నారు" అని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్త ఆందోళనల హెచ్చరిక

ఇకనైనా అవాస్తవాలు రాయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో రాధాకృష్ణ దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు



# మతిస్థిమితం కోల్పోయిన యువతీ

- వైద్య ఖర్చులకు కంచర్ల వీణ కుమారి ఆర్థిక సహాయం
- దిక్కు తోచని స్థితిలో నిరుపేద కుటుంబం
- సహాయం కోసం ఎదురుచూపు ఆదుకోవాలి

**వైరా, జనవరి 19 (డిడి 9 వార్త ):**

మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నా మెరిపో ప్రకాష్ కుమార్,సంధ్యారాణి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వీరిలో పెద్ద కుమార్తె లుధియా రాణి గత కొన్ని నెలలు క్రితం మతిస్థిమితం కోల్పోయింది. కూతురు చికిత్స చేయడం కోసం వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న వైరా మాజీ జెడ్పిటిసి కంచర్ల వీణ కుమారి కూతురు వైద్య ఖర్చుల నిమిత్తం 5000రూపాయలను తన వంతు ఆర్థిక సహాయంగా తల్లిదండ్రులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకాష్ కుమార్ సంధ్యారాణి దంపతులు నిరుపేద కుటుంబంకు చెందిన వారని తెలిపారు. రోజు కూలీ పనికి వెళ్తే తప్ప వారికీ ఇల్లు గడవదని అలాంటి పరిస్థితుల్లో కూతురి ఆరోగ్య పరిస్థితి ఇలా జరగటం చాలా బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం లూదియాకు సరైన చికిత్స అందించి వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆమె కోరారు. అలాగే ప్రతి ఒక్కరు తమకు తోచిన సహాయం అందించి వారికీ సహాయపడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తమ కూతురు వైద్య ఖర్చుల నిమిత్తం విషయం తెలుసుకొని మొదటగా ముందుకు వచ్చి తమకు ఆర్థిక సహాయం అందించిన కంచర్ల వీణ కుమారికు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి తమ కూతురును ఆదుకోవాలని లూదియ తల్లి దండ్రులు వేడుకుంటున్నారు.

# ఆర్ జి3 జిఎం కి ఆలయ ఫౌండేషన్ ఘన సన్మానం

**డిడి9వార్త / రామగుండం జనవరి 20:**

సింగరేణి ఆర్ జి3 జిఎం సుంకరి మధుసూదన్ కి ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్ పూలెబొకే అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆర్ జి3 జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆయనను మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరి మధు, మైస రాజేష్, సీఐటీయూ నాయకులు నరహరి రావు, కొంకటి సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి

**భూపాలపల్లి జనవరి 19 ( డిడి 9 వార్త )**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కారరించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం నాడు ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేశారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు రానున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, అందువల్ల అధికారులు పరిష్కారానికి బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 13 వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయనున్న మాదినేని నాగరాణి

**వైరా, జనవరి 19(డిడి9 వార్త ):**



వైరా పట్టణానికి చెందిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్, సూర్యోదయ సామాజిక సేవా సంఘం సభ్యురాలైన మాదినేని నాగరాణి 13వ వార్డు జనరల్ మహిళ కావడంతో ఆమె అవార్డు నుంచి పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. సామాజిక స్పృహ కలిగిన నాగరాణి వైరా మున్సిపాలిటీ పరిధిలో హెల్త్ క్యాంపులు ట్రస్టు ద్వారా అన్నదాన కార్యక్రమాలు కోవిడ్ సమయంలో ఎంతోమందిని ఆమె ఆదుకున్నారు. ఇదే స్ఫూర్తితో ఆమె సేవ కార్యక్రమాలకు ముందున్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ.2023 ఎన్నికల్లో మదన్ లాల్ గెలుపుకు భర్త లక్ష్మణరావు తో కలిసి ఎంతో కృషి చేశారు. 13 వార్డు ప్రజలతో ఆమెకు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ నేపథ్యంలో 13వ వార్డులో బి ఆర్ఎస్ పార్టీ టిక్కట్ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు.

## రేపు మధిరలో షుగర్ వ్యాధిపై ఉచిత వైద్య శిబిరం

- **ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
- **అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**


**మధిర ఆర్సీ,జనవరి 19,(డీడీ9 వార్త):**

యూకే ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు ఉదయం 9 గంటలకు దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో షుగర్ వ్యాధిగ్రస్తులకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని నిర్వాహకులు సినీ నటుడు కృష్ణంరాజు కుమార్తె ప్రసీద తెలిపారు. ఈరోజు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ యువనేత మల్లు సూర్య విక్రమాదిత్య తో కలిపి వారు విలేకరులతో మాట్లాడారు. ప్రపంచంలోనే ప్రముఖ షుగర్ సర్జన్ డాక్టర్ ఖ్యాతిగాంచిన డాక్టర్ వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి అపోలో ఆస్పత్రికి చెందిన 10 మంది డాక్టర్లు,ఖమ్మం నుండి మరో 20 మంది డాక్టర్లు హాజరు కానున్నారని తెలిపారు.షుగర్ వ్యాధి నిర్ధారణ అనంతరం అవసరమైన ఉచితంగా ఆపరేషన్ చేయటం జరుగుతుందని వారు తెలిపారు.



# ఇందిరా మహిళా శక్తికి ఆర్థిక చేయూత..

- **మెప్మా ఆధ్వర్యంలో 225 స్వయం సహాయక సంఘాలకు రూ.72,78,405/- వడ్డీ లేని రుణాల పంపిణీ..**
- **మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అన్న ఎమ్మెల్యే.**
- **మహిళా శక్తే -- కుటుంబానికి బలం,సమాజానికి శక్తి.**




**మణుగూరు. జనవరి 19 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో గల వేణు ఫంక్షన్ హాల్ నందు సోమవారం నాడు "ఇందిరా మహిళా శక్తి సంబరాలు" ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో 225 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.72,78,405/ వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఇందుకు గాను ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మృణాళ్ అక్షర్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎమ్ఆర్ఓ అద్దంకి.నరేష్, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలమూరి.రాజు, మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు,మహిళలు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జెండా దిమ్మల కూల్చివేత వ్యాఖ్యలు సిగ్గుచేటు: మానే రామకృష్ణ

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు రాజ్యాంగ విరుద్ధం**
- **వైఫల్యాలను పక్కదారి పట్టించేందుకే దౌర్జన్యాలకు ప్రేరణ**
- **రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు**
- **భద్రాచలం మాజీ నియోజకవర్గ ఇంచార్జ్ మానే రామకృష్ణ తీవ్ర ధ్వజం**

**భద్రాచలం, జనవరి 19 డిడి9 వార్త**

ముఖ్యమంత్రి హోదాలో ఉండి హింసను, దౌర్జన్యాలను ప్రోత్సహించేలా మాట్లాడటం రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మలను, గద్దెలను కూల్చివేయాలని ముఖ్యమంత్రి పిలుపునివ్వడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు.

ఉద్యమ పార్టీపై కక్షసాధింపు చర్యలు

"తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ పార్టీ బిఆర్ఎస్. ఎందరో ప్రాణత్యాగాలతో ఏర్పడిన రాష్ట్రంలో, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికే విఘాతం" అని రామకృష్ణ పేర్కొన్నారు. ప్రజలు శాంతియుతంగా జీవించే హక్కును రాజ్యాంగం కల్పిస్తే, ముఖ్యమంత్రి మాత్రం అశాంతిని రేకెత్తిస్తున్నారని విమర్శించారు.



హామీల అమలులో విఫలం

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

బిఆర్ఎస్ విజయాన్ని జీర్ణించుకోలేకే..

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని, 45 శాతం గ్రామపంచాయతీల్లో పార్టీ ఘనవిజయం సాధించిందని గుర్తుచేశారు. ఈ విజయాన్ని జీర్ణించుకోలేకనే ముఖ్యమంత్రి అవాక్కులు చవాకులు పేలుతున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలతో పాటు 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని మానే రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- **రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపిన చిన్ననాటి స్నేహితులు**
- **విద్య నేర్పిన గురువులకు ఘన సన్మానం**

**బోనకల్,జనవరి 19,(డీడీ9 వార్త):**

స్నేహమేరా జీవితం,స్నేహమేరా శాశ్వతం అంటూ సాగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో,స్నేహంలో ఉన్న మాధుర్యం,చిన్న నాటి మధుర జ్ఞాపకాలు, గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడపడానికి మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో గల చైతన్య విద్యాలయంలో ఆదివారం పూర్వ విద్యార్థులందరూ ఒకటయ్యారు. తూటికుంట్ల గ్రామంలో 37 సంవత్సరాల క్రితం నెలకొల్పిన చైతన్య విద్యాలయంలో 1998 నుండి 2024 వరకు 10వ తరగతి చదివిన విద్యార్థులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. వారి చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, కుటుంబ నేపథ్యాల గురించి ఒకరినొకరు అడిగి తెలుసుకుని సరదాగా గడిపారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ షేక్ హుస్సేన్ ను,ముఖ్యఅతిథి గ్రామ సర్పంచ్ తుళ్లూరి లక్ష్మీనరసయ్య ను, పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా



సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన

# ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ మైపతి రచనా రావు







**ఏటూరునాగారం క్రైం,జనవరి 19,(డిడి9 వార్త)**

మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఏర్పాట్లను ట్రస్ట్ బోర్డు డైరెక్టర్, విద్యావేత్త మైపతి రచనా రావు సోమవారం విస్తృతంగా పరిశీలించారు. జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా గద్దెలు, జంపన్నవాగు, కల్యాణ మండపం, వైద్య శిబిరాలు తదితర ప్రాంతాలను సందర్శించి, అధికారులతో పాటు పూజారులతో కూడా ఆయన మాట్లాడారు.

**కల్యాణ మండపంలో వైద్య శిబిరం పరిశీలన**

మొదటగా కల్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆసుపత్రిని డైరెక్టర్ రచనా రావు సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులను అడిగి, భక్తులకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.

భక్తులకు మెరుగైన, వేగవంతమైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

**జంపన్నవాగులో నల్లాల ఏర్పాట్లపై పరిశీలన**

అనంతరం జంపన్నవాగును సందర్శించిన ఆయన, భక్తుల స్నానాల కోసం ఏర్పాటు చేసిన నల్లాల సంఖ్య, నీటి సరఫరా, షెడ్లు వంటి సౌకర్యాలను పరిశీలించారు.

వాగు పొడవునా భక్తులకు సరిపడా నల్లాలు ఉన్నాయా? నీటి సౌకర్యం సక్రమంగా ఉందా? అనే అంశాలపై అధికారులను ప్రశ్నించారు. ఈ తనిఖీలతో సంబంధిత అధికారులు అప్రమత్తమయ్యారు.

**గద్దెల సమీపంలో వైద్య శిబిరాల తనిఖీ**

గద్దెల సమీపంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను కూడా ఆయన పరిశీలించారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో భక్తులు జాతరకు చేరుకున్నారని, గాయపడిన వారు, స్పృహ కోల్పోయిన వారికి బెడ్లపై చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు డైరెక్టర్‌కు వివరించారు.

**పూజారులు, ఎండోమెంట్ అధికారులతో చర్చ**

ఈ సందర్భంగా పూజారులతో జాతర నిర్వహణపై పలువిషయాలపై చర్చించారు. బుధవారం జరగనున్న మంద మేలుగుపండుగ ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం ఎండోమెంట్ అధికారులు, సిబ్బందితో సమావేశమై, భక్తులకు దర్శన సమయంలో బండనీ, బంగారం, కొబ్బరి ప్రసాదం సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.

**ప్రభుత్వ ఏర్పాట్లు ప్రశంసనీయం**

డైరెక్టర్ మైపతి రచనా రావు మాట్లాడుతూ - జాతరకు వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు సమర్థవంతంగా చేసిందన్నారు.

21 శాఖల ప్రభుత్వ అధికారుల సమన్వయంతో పనులు బాగా జరుగుతున్నాయని ప్రశంసించారు. మంత్రి సీతక్క మేడారంలో శాశ్వత అభివృద్ధి పనుల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.

**సమన్వయంతో జాతర విజయవంతం చేద్దాం**

ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్ కళ్యాణి, కమిటీ చైర్‌పర్సన్ ఇర్పసుకన్య-సునిల్ దొర, కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.

అందరం సమన్వయంతో కలిసి శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర-2026ను విజయవంతం చేద్దామని డైరెక్టర్ మైపతి రచనా రావు పిలుపునిచ్చారు.

# ఇంటికో మహిళ, ఊరికో బండితో కదిలి రావాలి

- **హైదరాబాద్ లో జనవరి 25-28 వరకు 14వ జాతీయ మహాసభలు**
- **జనవరి 25న ఎన్టీఆర్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ**
- **ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయండి**
- **ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సీనియర్ నాయకులు మచ్చా మణి.**



**వైరా, జనవరి 19(డిడి 9 వార్త ):**

ఐద్వా జాతీయ మహాసభ సందర్భంగా జనవరి 25న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభకు ఇంటికో మహిళా ఊరికో బండితో కదిలి రావాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, డివిజన్ నాయకురాలు మచ్చా మణి కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ ఐద్వా వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య నగర్ లో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జెండాను ఐద్వా సీనియర్ నాయకురాలు పెద్దమళ్ళ పద్మ తిలకం ఎగురవేశారు. ఐద్వా జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో గుడిమెట్ల రజిత, మచ్చా మణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మొదటిసారి జనవరి 25 నుంచి 28 వరకు ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 25న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి మహిళలు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. మహిళల హక్కులు, విద్య, భద్రత, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తదితర మహిళల అనేక సమస్యలపై ఐద్వా సమరశీల పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని, మహిళలు, యువతులపై వేధింపులు, హత్యలు, లైంగిక దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా జాతీయ మహాసభకు జాతీయ నాయకులు బృందాకారత్, అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీమతి టీచర్, మరియం దావలె, జాతీయ నాయకులు ఎస్.పుణ్యవతి, సుధా సుందర రామన్ హాజరవుతారని, మహిళలు భారీగా హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ నాయకులు తోట కృష్ణవేణి, బాణాల వెంకట్రావమ్మ, భూక్యా విజయ, చావా కళావతి, మాదినేని రజిని, తాటి కృష్ణకుమారి, తోట పద్మావతి, దేవబత్తిని లక్ష్మితులసి, లైన్స్ క్లబ్ సభ్యురాలు మాదినేని సునిత, కోటేరు మాధవి, ఎనమద్ది సక్కుబాయి, మాయా సింగ్, గుండ్ల కళ్యాణి, నక్క పద్మజ, మాదినేని పద్మ, కుదురుపాక నాగమణి, ఇమ్మడి శైలజ, పొనుగుమాటి అఖిల, మౌనిక, రోజా, భావన, సాహితి, నాళ్ల మాధవి, రత్నకుమారి, విజయ, కుమారి, మహేశ్వరి, వసంత తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ప్రారంభమైన శిక్షణ తరగతులు..

- **భద్రాద్రి జిల్లాలో శిక్షణకు సర్వం సిద్దం చేసిన అధికారులు..**

**మణుగూరు. జనవరి 19 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా ఎన్నికైన 468 మంది సర్పంచులకు రెండు విడతలుగా శిక్షణ ఇచ్చేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా మొదటి విడత శిక్షణా కార్యక్రమం సోమవారం నాడు ప్రారంభమైంది.పాల్వంచ నవభారత్ లోని మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో ఐదు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు జరగనున్నాయి. మొదటి విడత శిక్షణా కార్యక్రమాలు 19.01.2026 నుండి 23.01.2026 వరకు, రెండో విడత శిక్షణా కార్యక్రమాలు ఫిబ్రవరి 3 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. మొదటి రోజు సర్పంచుల శిక్షణా తరగతులను భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లాంఛనగా ప్రారంభించారు. మొదటి రోజు శిక్షణా తరగతులకు మణుగూరు మండలం నుండి పగిడేరు ,కూనవరం, సమితి సింగారం, లంక మల్లారం, విప్పల సింగారం,తోగ్గుడెం, కట్టు మల్లారం పంచాయతీల సర్పంచులు హాజరైనారు.




# తుమ్మలపల్లి వెంకటనారాయణ చిత్రపటానికి నివాళులు

**చింతకాని,జనవరి 19,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని నాగుల వంచ మాజీ వెటర్నరీ అసిస్టెంట్ తుమ్మలపల్లివెంకటనారాయణ చిత్రపటానికి పలువురు నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపంచాయితీ రాజ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి శాంతయ్య , మండల బీఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, వంకాయలపాటి సత్యం,సామినేని బాబు రావు,మండల సిపిఎం నాయకులు తోటకూర వెంకటనరసయ్య, సామినేనిఅప్పారావు,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య,మండల బిజెపి నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు,అంబటి సైదేశ్వరరావు, తోటకూరి చిన్న,కొల్లిబాబు,అంబటి సత్యనారాయణ, ఎండోమెంట్ ఈవో తోటకూరి వెంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్, గ్రామ పెద్దలు

అయినాల నాగేశ్వరరావు, లెఅయినాల సంజీ పాల్గొన్నారు.



# ఉప సర్పంచు ను సన్మానించిన మహిళా కాంగ్రెస్ నాయకులు..

**మణుగూరు. జనవరి 19 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికల్లో సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొంది, ఉప సర్పంచ్ గా నియమితులైన గాండ్ల సురేష్ ను సోమవారం నాడు పట్టణం లోని ప్రజా భవన్ లో పూలమాల మరియు శాలువాలతో ఘనంగా సన్మానించిన మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఉప్పాడి అనిత. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు ఎం.డి నజీమా, జీడి దేవి, శ్యామల, జీ వి, ఎండి యాకూబ్ అలీ,బొజ్జ త్రిమూర్తులు, మరియు రవి నాయక్ (గోల్డ్),తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అర్జీలకు సత్వర న్యాయం చేయాలి

- **గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ పీఓ బి. రాహుల్ ఆదేశాలు**



**భద్రాచలం, జనవరి 19 (డిడి9 వార్త)**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి ఎంతో నమ్మకంతో తమ సమస్యలను విన్నవించడానికి వచ్చే గిరిజనులకు సత్వర న్యాయం జరిగేలా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ద్వారా అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

సోమవారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. దర్బార్‌లో సమర్పించిన అర్జీలను సంబంధిత యూనిట్ అధికారులకు పంపిస్తూ, ప్రతి అర్జీని పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని, అలాగే తీసుకున్న చర్యలపై గ్రామాల వారీగా నివేదికలను ఐటీడీఏ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు.

గిరిజన దర్బార్‌లో పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత మరియు భూ సంబంధిత సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాలు, పట్టా భూములకు రైతుబంధు రుణాలు, పంట పొలాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు, జీవనోపాధి పెంపొందించుకునేందుకు ఆర్థిక సహాయం, దీర్ఘకాలిక రోగాలకు వైద్య సహాయం, ట్రైకర్ రుణాలు, ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం, గిరిజన గ్రామాల్లో వ్యవసాయ భూములకు కరెంట్, బోరు, మోటార్ సౌకర్యాలు, నూతన చేపల సహకార సంఘాల ఏర్పాటు, ఒంటరి మహిళలు-వితంతు మహిళల పెన్షన్లు, ఇంటర్‌కాస్ట్ మ్యారేజ్ ప్రోత్సాహకాలు, ఇందిరమ్మ ఇండ్లలో సౌకర్యాల కల్పనతో పాటు ఇతర ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి గిరిజనులు అర్జీలు సమర్పించినట్లు ఆయన తెలిపారు.

గిరిజనులు సమర్పించిన అన్ని అర్జీలను సంబంధిత యూనిట్ అధికారులు గ్రామాల వారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీఓ బి. రాహుల్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్‌సీఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడీఎంహెచ్‌ఓ సైదులు, ఏపీఓ పవర్ వేణు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పీవీటీజీ అధికారి గన్యా, డీటీఆర్‌ఓ (ఎఫ్ఆర్) లక్ష్మీనారాయణ, డీఎం జిసిసీ సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ, హెచ్‌ఈఓ లింగ నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూర్య, ఎల్‌టిఆర్‌డిటి నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ హేమంత్‌తో పాటు గొంది వెంకటేశ్వర్లు, జయరాజ్, మోహన్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.





# 100 పడకల ఏరియా ఆసుపత్రిని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- **ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది**
- **ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క**

**మధిర,జనవరి 19,(డీడీ9 వార్త):**

మధిర నియోజకవర్గంలో సుమారు రూ. 34 కోట్ల వ్యయంతో నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆధునిక సదుపాయాలతో ఈ ఆసుపత్రిని నిర్మించామని తెలిపారు. మధిరతో పాటు పరిసర మండలాల ప్రజలకు ఇకపై మెరుగైన వైద్య చికిత్సలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

ప్రజా ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# పరిపాలనా వైఫల్యమా... అధికారుల నిర్లక్ష్యమా?

- **మంథనిలో ఉచిత ఇసుకకు బ్రేకులు**
- **మంత్రి నియోజకవర్గంలోనే ఇసుక కొరత**
- **గోదావరిఖనిలో ప్రారంభం...**
- **మంథనిలో నిలుపుదలపై వెల్లువెత్తుతున్న ప్రశ్నలు**
- **ఒకే జిల్లాలో వేర్వేరు విధానాలా?**
- **రెండు నెలలుగా ఆగిపోయిన ఉచిత ఇసుక సరఫరా**
- **ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిన పరిస్థితి**
- **ఇసుక లేక పనిలేక కూలీల అవస్థలు**
- **లబ్ధిదారుల్లో తీవ్ర అసంతృప్తి**

**మంథని, జనవరి 19 (డిడి 9 వార్త):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం మంథని నియోజకవర్గానికి మాత్రం శాపంగా మారిందన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నేడు గోదావరిఖనిలో ఉచిత ఇసుక సరఫరాను ఎమ్మెల్యే ప్రారంభించినప్పటికీ, మంథని నియోజకవర్గంలో మాత్రం రెండు నెలలుగా ఉచిత ఇసుక సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.

మంత్రి నియోజకవర్గంగా ఉన్న మంథనిలోనే ఉచిత ఇసుక అందకపోవడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఒకవైపు ప్రభుత్వం పేదల గృహాల నిర్మాణానికి ఉచిత ఇసుక అందిస్తామని ప్రకటిస్తుంటే, మరోవైపు మంథనిలో మాత్రం ఆచరణలో అమలు కావడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇందిరమ్మ ఇళ్లు ఎక్కడికక్కడే ఆగిపోయిన పరిస్థితి**

ఇన్ని రోజులుగా కొంతకాలం పాటు ఉచిత ఇసుక సరఫరా కొనసాగినప్పటికీ, సుమారుగా రెండు నెలలుగా అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తిగా నిలిచిపోయాయి. గ్రామాల్లో నిర్మాణ సామగ్రి కొరత ఏర్పడగా, పేద కుటుంబాలు ఇంటి నిర్మాణం మధ్యలోనే ఆపాల్సిన దుస్థితి నెలకొంది. ఇసుక లేక కూలీలు పని లేక తిరుగుతున్న పరిస్థితి కనిపిస్తుండగా, కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "ఇసుక ఉంటే ఇల్లు పూర్తయ్యేది... ఇప్పుడు ఏమి చేయాలో తెలియడం లేదు" అని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గోదావరిఖని–మంథని మధ్య ఎందుకు ఈ వ్యత్యాసం?**

గోదావరిఖనిలో ఉచిత ఇసుకను ప్రారంభించిన ప్రభుత్వం, మంథనిలో మాత్రం ఎందుకు నిలిపివేసిందన్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లేవు. ఒకే జిల్లాలో, ఒకే నియోజకవర్గ పరిధిలో వేర్వేరు విధానాలు ఎందుకు అమలు అవుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి స్వయంగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఉచిత ఇసుక అమలు కాకపోవడం పరిపాలనా వైఫల్యమా? అధికారుల నిర్లక్ష్యమా? లేక రాజకీయ అలసత్వమా? అన్న చర్చ జోరుగా సాగుతోంది.

**ప్రభుత్వం స్పందించాలన్న డిమాండ్**

మంథని నియోజకవర్గ ప్రజలు, లబ్ధిదారులు వెంటనే ఉచిత ఇసుక సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎలాంటి ఆలస్యం లేకుండా ఇసుక డిపోలు తెరిపించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో, ఉచిత ఇసుక పేరుతో ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమవుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి మంథనిలో ఉచిత ఇసుక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.








# మొదటి సోలార్ మోడల్ విలేజ్ ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- **సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ప్రతి కుటుంబానికి 14 వేల వరకు ఆదాయం**
- **22 గ్రామాలకు గాను రూ. 306 కోట్లు ఖర్చు**
- **త్వరలో వ్యవసాయ పంపుసెట్లపై కూడా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు**
- **రావినూతల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో భట్టి విక్రమార్క**

**బోనకల్,జనవరి 19,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సోలార్ మోడల్ విలేజ్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు,ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతి ఇల్లు,ప్రతి వ్యవసాయ పంపు సెట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులుగా మారేలా రూపొందించిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం దేశంలోనే కాదు, ప్రపంచంలోనూ విప్లవాత్మక ఆలోచనగా నిలుస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో రూ.1,380 కోట్లతో ఈ పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, బోనకల్లు మండలంలోని 22 గ్రామాలకు రూ.306 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రావినూతల గ్రామంలో మాత్రమే రూ.24 కోట్లతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇళ్ల పైకప్పులపై మాత్రమే కాకుండా వ్యవసాయ పంపు సెట్లపై కూడా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి, కుటుంబాలు తమ అవసరాలకు వినియోగించుకున్న తర్వాత మిగిలిన విద్యుత్తును విద్యుత్ సంస్థలకు విక్రయించే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఈ విధానం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి సగటున రూ.14 వేల వరకు ఆదాయం లభించే అవకాశముందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో యావత్ క్యాబినెట్ ఆలోచించి అమలులోకి తెచ్చిన ఈ పథకం ద్వారా ,ఇప్పటివరకు ప్రజలు కరెంట్ బిల్లులు చెల్లించిన స్థితి నుంచి ఇకపై విద్యుత్ సంస్థలే ప్రజలకు చెల్లించే దశకు రాష్ట్రం చేరుకుంటోందన్నారు.మహిళలు,రైతులు సోలార్ విద్యుత్‌ను పొదుపుగా వినియోగించి, మిగిలిన విద్యుత్తును విక్రయించడం ద్వారా పిల్లల చదువులు, కుటుంబ ఆరోగ్య అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు.పంటలతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా అదనపు ఆదాయం సంపాదించడమే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికోణమని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం సోలార్ విద్యుత్ ఉత్పత్తిని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ గ్రామాలు శక్తి స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ బాబు,గ్రామ సర్పంచ్ భూక్యా భద్రు నాయక్,రాయన్నపేట సర్పంచ్ కర్నాటి రామ కోటేశ్వరరావు,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికొండ రామక్రిష్ణ,ఆత్మా కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ,మండల కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనేని నారాయణ,గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి రవి,మైనార్టీ నాయకులు షేక్ జానీ పాషా,కొత్తపల్లి దానియేలు,బంధం సైదులు,గోవిందు, షేక్ జానీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.





## హరీష్ రావుకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదం

- **ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీలేదన్నా,బీఆర్ఎస్ నేతలను వేధించేందుకే విచారణలు**
- **అధికారాన్ని అడ్డంపెట్టుకుని కాంగ్రెస్ రాజకీయ నాటకాలు**
- **మున్సిపల్ ఎన్నికల భయంతోనే కాంగ్రెస్ డ్రామాలు**
- **బిఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

**కొత్తగూడెం టౌన్, జనవరి 19,(డిడి9 వార్త):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అంశం లేదని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ, అధికారాన్ని అడ్డంపెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ నాటకాలకు తెరలేపుతోందని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తీవ్ర విమర్శలు చేశారు.

ఈ కేసు పేరుతో బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావుకు విచారణ నోటీసులు జారీ చేయడం పూర్తిగా హాస్యాస్పదమని ఆయన వ్యాఖ్యానించారు. ఇది న్యాయపరమైన చర్య కాదని, కేవలం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని స్పష్టం చేశారు.

అధికారాన్ని ఆయుధంగా మార్చుకుని బీఆర్ఎస్ నేతలను వేధించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. ఈ క్రమంలో పోలీసు యంత్రాంగం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, వారి అడుగులకు మడుగులు ఒత్తుతోందని విమర్శించారు. ఇటువంటి చర్యలకు భవిష్యత్తులో తప్పకుండా మూల్యం చెల్లించాల్సి వస్తుందని పోలీసు అధికారులను హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని, ఇంత బుద్ధిహీనమైన, సంస్కారహీనమైన ప్రభుత్వాన్ని తెలంగాణ చరిత్రలో ఎప్పుడూ చూడలేదని రేగా కాంతారావు ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి కేసులను తెరపైకి తెస్తోందన్నారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తరహా రాజకీయ డ్రామాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ చర్యల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని, కేవలం అధికార దుర్వినియోగమే జరుగుతోందని తెలిపారు.

తమ నాయకులు జైలుకు వెళ్లడం వల్ల ప్రజలకు ఏమైనా లాభం ఉంటుందంటే, బీఆర్ఎస్ జైలు భరో కార్యక్రమానికి కూడా సిద్ధమేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులకు భయపడే స్థితిలో బీఆర్ఎస్ లేదని, హరీష్ రావు ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటారని అన్నారు.

గత రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏమి ఇచ్చిందో సమాధానం చెప్పాలని రేగా కాంతారావు సవాల్ విసిరారు.





# సమ్మక్కసాయలమ్మ దీవెనెలతో రాష్టాభివృద్ధి..!!

- ముఖ్యమంత్రి కుటుంబ సమే తంగా మొక్కులు,,,
- తాత మనవడు నిలువెత్తు బంగారం తులాభారం,,
- మంత్రివర్గభేటితో మాటా మంచి,,
- మహిళా సంఘాలకు మర్యాద పూర్వకంగా కరచాలం,,,,
- సి ఎం కుటుంబానికి ,,దేవతల చీరె,,సారె,,ప్రసాదాలు,,,
- సమర్పించిన సీతక్క,పూజారు లసంఘం అద్యక్షులుజెగ్గారావు

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త జనవరి 19**

ఆదివాసి వీరవనితలైన సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు ,గోవిందరాజులకు,,సి ఎం రేవంత్ రెడ్డి సోమవారం వీడ్కోలు ఫలికారు

ఖమ్మం నుంచి మేడారం చేరిన ముఖ్యమంత్రి కుటుంబం ,మంత్రివర్గం హరితాహౌటల్ లొ బసచేశారు, కులంకశంగా మంత్రివర్గం భేటిలో ఆరు అంశాలను చర్చించి ఆమొదించారు అప్పటికే అర్థరాత్రి దాటింది,,మరుసటిదినం జంపన్నవాగులొ పుణ్యస్నానాలు చేసి నూతనవస్త్రాలను ధరించి గద్దెలను చేరుకున్నారు, అప్పటికె గద్దెలవద్ద అలజడి గామారింది,,అన్నిశాఖల అధికారులు మంత్రిసీతక్క కలెక్టర్ ఎస్పీ ఉదయం సి ఎం కు ఘన స్వాగతం పలికారు,,సి ఎం తొ పాటు మంత్రులంతా గద్దెలకు వచ్చారు, మహిళాసంఘాలు సి ఎం పిలుపు మేడారకు వేలాదిగాతరలివచ్చారు,,

**తల్లులకు సి ఎం కుటుంబం తనివితీర మొక్కులు,,!!**

ముఖ్యమంత్రి సేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా సమ్మక్క సారలమ్మ దేవతలను దర్సించుకున్నారు, తాత,మనవడు నిలువెత్తు బంగారం తులాభారం తూగారు, మొక్కులు సమర్పించుకున్నారు రాష్ట్రంగా సుభిక్షంగా ఉండాలి, ప్రజలు బాగుంటెనె ప్రభుత్వం బాగుంటుందని దేవతలను కోరారు, అనంతరం గద్దెల బయట ఎదురుచూస్తున్న మంత్రులకు అభివాదం చెప్పి సెలవుతీసుకుంటున్నట్లు తొలిపారు, మహిళసోదరిలకు కరచాలం చేసి అడబిడ్డల ఆశీర్వాదం తీసుకున్నారు క్షేమంగా తిరిగివెల్లమని తెలిపారు,,సి ఎం పలుకరింపుతొ మహిళల్లొ ఆనందం వెల్లు విరిసింది,, ముఖ్యమంత్రి పలుకరించడంతొ ఒక్కసారె గొల్లుమని సి ఎం జిందాబాద్ రెవంతన్న నమస్తె అంటూ మహిళలు నవ్వులు పువ్వులుగా పలికారు, సి ఎం మీ ఆశీర్వాదం ఉన్నంతకాలం మేము ,రాష్టప్రభుత్వం,,సోదరీ సీతక్క,,కొండా సురేఖ సల్లంగా ఉంటామన్నారు,,

**ముఖ్యమంత్రి కుటుంబానికి చీరె,,సారె ,,ప్రసాదం,,!!**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి దేవతల చీరె,,సారెప్రసాదాలను పూజారులు, సీతక్క ,సురేఖ సమర్పించారు, పూజారుల సంఘం అద్యక్షుడు జెగ్గారావు, కొక్కెర రమేష్ శాలువతొ సన్మానించారు,,సి ఎం కు కృతజ్ఞతలు తెలిపారు,,గద్దెల ప్రాంగనం నుంచి కదిలారు తనకాన్వాయి ఎక్కి అందరికి అభివాందనం చేస్తు కదలడంతొ పోలీసులు రోప్ తాడునడుమ బందోబస్తుగా నిలిచారు హెలిప్యాడు వద్దకుచేరుకుని ఎక్కారు హైద్రాబాద్ కు తిరుగుపయనం అయ్యారు,,

**మంత్రులుసైతం అక్కడి నుంచి విడ్కోలు పలికారు,,,!!**

సి ఎం వెల్లిన వెంటనె డిప్యూటి సి ఎం భట్టి ఉత్తమురాలు రెడ్డి, మిగతా సినియర్లు,,దేవతలదర్సనం చేసుకుని వీల్లుకూడ తమ,,తమ కాన్వాయిల్లొ బయలుదేరి వెల్లారు ఇక మిగిలింది సీతక్క కలెక్టర్ ,ఎస్పీ ,,ఐ టి డి ఏ పీ ఓ మిగతాశాఖల అధికారులు మిగతా ఏర్పాట్లను చూస్తున్నారు, గద్దెల పనులు, భక్తులు కిక్కిరిసి పోవడం జాతర ప్రాంతమంతా జనసంచారతొ నిండి ఉంది గద్దెల చుట్టుకూడా సభా ప్రాంగణం తొలగించడంతొ బోసిపోయినట్లుగా మిగిలింది అధికారులు తురుగుప్రయణం అయ్యారు, ఉన్నట్టుండి సి ఎం హైద్రాబాద్ వెల్లడం పై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి ఎందుకు వెల్లినట్లొ ఎవరికి అంతు భట్టని అర్థంకాని ప్రశ్నగా మిగిలిపోయింది,





# లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 74 వేల 163 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం
- పేదల సంక్షేమానికి 47 వేల 710 కోట్లు ఖర్చు

**చింతకాని,జనవరి 19,(డీడీ9 వార్త):**

ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.2,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరువందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కొదుమూరు వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2,500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామని అన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, వీరి ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు.కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాద యాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు, రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2,500 ఎకరాలు, మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2,412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు.నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత ఫించన్, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, గృహ జ్యోతి, సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు.ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, మధిర లో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మధిర అసెంబ్లీ 5 మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డి లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు.

మహిళలు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరమ్మ చీరలను ప్రత్యేకంగా డిజైన్ చేయించి ఇంటింటికీ పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి సభ్యుడికి ఉచితంగా నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఎటువంటి రాబందులు, గద్దలు ప్రజా సొమ్ము కాజేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 35 కోట్ల వ్యయంతో కొదుమూరువందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల 2,500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టును అతి తక్కువ కరెంటు ఖర్చుతో గ్రావిటీ ద్వారా అధికంగా పొలాలకు సాగునీరు అందేలా డిజైన్ చేశామని, ఈ ప్రాజెక్టు కొదుమూరు గ్రామ రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు.

కొదుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులు త్వరగా పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ అధికారులు మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా పెద్ద ఎత్తున ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఇరిగేషన్ ఈఎన్సి రమేష్, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, మత్కేపల్లి ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

